నీలాద్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

పెనుబల్లి, ఫిబ్రవరి 26: మహాశివరాత్రికి నీలాద్రిలో జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సత్తుపల్లి రూరల్ సీఐ వెంకటేష్ అన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల ఆయన గోడప్రతులను అధికారులు, నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఎస్సై కే.వెంకటేష్, పీఓపీవీ రమణ, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వైరా టౌన్, ఫిబ్రవరి 26: వైరా పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈఈ ఎస్ఎస్ఎస్ కుమార్ సోమవారం తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పట్టణంలోని మధిర రోడ్డు, ఇందిరమ్మ కాలనీ, రాజశేఖర్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రత్యేక వైద్య శిబిరంలో రక్త నమూనాల సేకరణ

వైరా టౌన్, ఫిబ్రవరి 26: ఏన్కూరు మండలం ఎర్రబోడు గ్రామంలో వైద్యాధికారులు సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గత నెల రోజులుగా ఈ గ్రామంలో కొందరికి జ్వరాలు వస్తున్నాయి. అవి తగ్గిన తర్వాత విపరీతమైన కీళ్ల నొప్పులతో గ్రామస్తులు బాధపడుతున్నారు. దీంతో వైద్యాధికారులు ఈ ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 62 మందిని పరీక్షించి 20 మందికి నుంచి రక్త నమూనాలు సేకరించారు. వైద్యాధికారి డాక్టర్ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

జల్లేపల్లి పాఠశాలకు వాటర్ ప్యూరిఫయర్ అందజేత

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26: విర్చైక్ అనియల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బాధ్యులు మండలంలోని జల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫయర్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం దార రాజేశ్ మాట్లాడుతూ.. పాఠశాలలో పేద విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం మంచినీటి శుద్ధీకరణకు వాటర్ ప్యూరిఫయర్‌ను అందజేసిన సంస్థ బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. సంస్థ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గోగుల లిఖిత**, W/o : **వినోద్ కుమార్, వయస్సు** : 23 సం||లు, **నివాసం** : ఇ.నెం. 12-124, లడక్‌బజార్, మధిర, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, వేంసూరు మండల పరిషత్, వేంసూరు గ్రామ పంచాయితీ, పల్లెవాడ గ్రామ పంచాయితీ, పల్లెవాడ గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా వున్న నివేశన స్థల సర్వే నెం. 194/అ/అ/అ మింజుమలె య.0-5 కుంటలు అనగా 605Sq.yards మరియు అందు నిర్మించి వున్న 3-42 నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగ్, లెట్రిన్, బాత్ రూమ్, కరెంటు సర్వీసు, రెండువైపుల ప్రహరీ గోడలు, మంచి నీటి పంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 58/2018** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : నక్కబోయిన విజయలక్ష్మి గారి స్థలము. **దక్షిణం** : మొగిలిపువ్వు బాలకృష్ణ గారి స్థలం, **పడమర** : యామిని గారి స్థలం. **ఉత్తరం** : రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధరావత్ శ్రీకాంత్**, S/o : **రాందాస్, వయస్సు** : 22 సం||లు, వృత్తి : వ్యాపారం, నివాసం : పరికలబోడుతండ గ్రామము, యం.చింతగుర్తి, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామ పంచాయితి పరిధిలోని రఘునాథపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 10/ఆ మిం.లే., ప్లాటు నెం. 06 గల ఖాళీ స్థల విస్తీర్ణం : 202-50 చ||గ|| లేక తత్సమానం 169-31 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 4176/2023** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : ఇతరుల భూమి, **పడమర** : 30'-0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 05, **దక్షిణం** : ప్లాటు నెం. 07.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

రైల్వే వ్యవస్థలో నూతన మార్పులు

అందుకు అనుగుణంగా ఆ శాఖ అనేక అభివృద్ధి కార్యక్రమాలు

అండర్ బ్రిడ్జిల శిలాఫలకం ఆవిష్కరణలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

మధిర, ఫిబ్రవరి 26: రైల్వే వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని, అందుకు అనుగుణంగా ఆ శాఖ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. మధిర సమీపంలోని తొండల గోపవరం, బయ్యారం గ్రామాల సమీపంలో కేంద్ర ప్రభుత్వ అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన రెండు రైల్వే అండర్ బ్రిడ్జీలను మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లతతో కలిసి సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే అండర్ బ్రిడ్జి, ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టడం వల్ల స్థానికంగా రవాణా వ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రజా రవాణా సౌకర్యం కోసం మూడో ట్రాక్ నిర్మాణం కొనసాగుతోందని అన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు జరగడం మంచి పరిణామమని అన్నారు. మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని రైల్వే సమస్యలను స్థానిక ఎంపీ నామా నాగేశ్వరరావు పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం వల్ల ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేశారు. రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు శ్రీనివాస్, లలిత, విద్యాలత, తొగరు వరలక్ష్మి, మేడి కల్యాణి, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రెడ్డి, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి,రావూరి శ్రీనివాసరావు, కోటిరెడ్డి, పింగళ శిరీష తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మధిర రూరల్, ఫిబ్రవరి 26: పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు ద్వారా మంజూరైన రూ.10 లక్షల నిధులతో మండలంలోని ఇల్లూరు గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డుకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలోనే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.3.20 కోట్లు

వైరా రూరల్, ఫిబ్రవరి 26: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఉన్న పురాతన రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ రూ.3.20 కోట్లు మంజూరు చేసింది. ఆ మేరకు హైదరాబాద్ నుంచి ఎండోమెంట్ కమిషనర్ ఉత్తర్వులు విడుదల చేశారు. వాటిని కలెక్టర్‌కు పంపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో రానున్న మహాశివరాత్రి 5 రోజులపాటు వైభవంగా జరుగనుంది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి. వైరా ప్రాజెక్ట్ అలుగు వాగు పరివాహక ప్రాంతంలో మొదటి గ్రామ ఏటి ఒడ్డున ఉన్న ఈ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.50 లక్షలు, అభిషేకం మండపానికి రూ.50 లక్షలు, ఆరుబయట వేదిక నిర్మాణానికి రూ.20 లక్షలు, డార్మెటీ-1కు రూ.50 లక్షలు, డార్మెటరీ -2కు రూ.50 లక్షలు, స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు, సత్రాల (విశ్రాంతి గదులు) నిర్మాణానికి రూ.50 లక్షలు కలిపి మొత్తం రూ.3.20 కోట్లు మంజూరు చేసింది.

శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం

జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 26 : రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా జట్టును ఎంపిక చేశారు. సోమవారం ఖమ్మంలోని పటేల్ స్టేడియంలో మొత్తం 79 మంది క్రీడాకారులు హాజరవ్వగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జట్టులో ప్రాతినిధ్యం కల్పించారు. ఎంపికైన వారు నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌లో మార్చి 2వ తేదీ నుంచి జరిగే 70వ రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పాల్గొననున్నారు. న్యాయ నిర్ణేతలుగా సీహెచ్ సుధాకర్, వీ సత్యనారాయణ, కే లాలయ్య, గోపాల్, శేఖర్, శోభన్, కృష్ణ, నరేశ్ వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులను కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిష్టాఫర్‌బాబు అభినందించారు. ఎంపికైన క్రీడాకారుల్లో ఆజాద్, రమేశ్, అఖిల్, యశ్వంత్ కుమార్, వినోద్ కుమార్, అనిల్, రామకృష్ణ, అనిల్‌కుమార్, సాయికుమార్, శ్రీ అజయ్, రాజ్‌కుమార్, శివనాగరాజు, ప్రవీణ్‌కుమార్, నవీన్ వినయ్ రాజా, ఉపేంద్ర, కుమార్ గోపి, అశోక్, సంపత్‌నాగరాజు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

విన్‌ఫీల్డ్ విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26 : ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించారని పాఠశాల డైరెక్టర్ గద్దె పుల్లారావు తెలిపారు. మూడు దశల్లో నిర్వహించిన పరీక్షల్లో 15మంది విద్యార్థులు మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ పతకాలను సాధించారన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను డైరెక్టర్లు పోలవరపు శ్రీకాంత్, మన్నె కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్లు

జీవితంలో ఉన్నతంగా రాణించాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26 : నగరంలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోల్ వేడుకలు సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సతీశ్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వం పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, కొలిపార నీలిమ పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ సతీశ్

ప్లేస్‌మెంట్స్‌లో ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 26 : నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆర్‌జీటూ ఐటీ సోల్యూషన్స్ సంస్థ సోమవారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

రఘునాథపాలెం, ఫిబ్రవరి 26: బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల నూతన కార్యవర్గం సమావేశం ఆదివారం ఖమ్మంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్, ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొన్నెకంటి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా కేలోతు రాంబాబును ఎన్నుకున్నారు. సర్కిల్ అధ్యక్షుడు మాధవరావు, డీజీఎం దుంపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఖమ్మం నగరంలో స్వర సుమార్చన

ఖమ్మం, ఫిబ్రవరి 26 : నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో సోమవారం స్వర సుమార్చన సంగీత సమూహ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్వర సుమార్చన సంగీత సమూహ వ్యవస్థాపకురాలు పుసులూరి శ్రీలత మాట్లాడుతూ.. ప్రతి గురువారం సాయంత్రం 7:30 నుంచి 8:30 గంటల వరకు జూమ్ క్లాసులో ఉచితంగా సంగీతం నేర్పుతున్నట్లు తెలిపారు. సభ్యులు తమ స్వీయ కవితలు, గీతాలను వినిపించారు. ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, రమాకుమారి, సువర్ణ, శారద నారాయణి, జ్యోతి, ఫణిమాధురి, దేవిక, శ్రీకళ, మంజుల, అనిత, మాధవి, తిరుమల, జయలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పాటలు పాడుతున్న శ్రీలత

సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 26: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క నిధుల నుంచి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సీసీ రోడ్లకు స్థానిక ప్రజాప్రతినిధులు సోమవారం శంకుస్థాపనలు చేశారు. నారాయణపురంలో రూ.4 లక్షలు, ఎర్రుపాలెంలో రూ.5 లక్షలు, కండ్రికలో రూ.3 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు అక్కడి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దేవరకొండ శిరీష, గుడేటి బాబురావు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

సీసీ రోడ్లకు భూమిపూజ

కల్లూరు, ఫిబ్రవరి 26: మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురంలో ఎంఎన్ఆర్‌డబ్ల్యుఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లకు మాజీ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ ప్రసాద్, రామిశెట్టి కృష్ణయ్య, రామిశెట్టి నాగేశ్వరరావు, బాలరాజు, దావీదు, దేవేందర్, జెర్రిపోతుల కోటయ్య, పెద్దబాబు, మోదుగు వెంకటేశ్వరరావు, మోదుగు ప్రభాకర్‌రావు, నాగేంద్ర, సుగుణమ్మ, మీరమ్మ, సైమన్, నాగమణి, జమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఇంటర్ పరీక్షలకు 1,055 మంది

కారేపల్లి, ఫిబ్రవరి 26: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం కారేపల్లి మండలంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, తెలంగాణ మోడల్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సింగరేణి, కామేపల్లి మండలాలకు చెందిన 1,055 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 26: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని బుగ్గపాడులో సోమవారం చోటు చేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ చెన్నారావు తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గపాడు గ్రామానికి చెందిన కల్లూరి దాసు (40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం నడుచుకుంటూ వస్తుండగా అతివేగంగా లారీ(ఏపీ05ఎక్స్1449) వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో దాసు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని సోదరి శాంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైరాలో మరో వ్యక్తి..

వైరా టౌన్, ఫిబ్రవరి 26: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన వైరా మండలంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. తల్లాడకు చెందిన సాలె గోవర్ధన్ (21) ద్విచక్ర వాహనంపై వైరా వైపునకు వస్తున్నాడు. అతడు మండలంలోని స్టేజీ పినపాక గ్రామం వద్ద పినపాక బ్రిడ్జి సమీపానికి చేరుకోగానే.. అతడి ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో గోవర్ధన్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెనుబల్లి, ఫిబ్రవరి 26: మండల పరిధిలోని సీతారామపురం పెట్రోల్ బంక్ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తాళ్లపెంట గ్రామానికి చెందిన కొత్తపల్లి రవి, సగ్గుర్తి గోపికృష్ణ పెట్రోల్‌బంక్‌కు వెళ్లేందుకు రోడ్డు పక్కన ఆగి ఉండగా కల్లూరు నుంచి బంజర వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొత్తపల్లి రవి, ఆటోడ్రైవర్ నవీన్‌కు గాయాలయ్యాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'క్రిస్టియన్లపై దాడులను ఖండిస్తున్నాం'

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 26: మతతత్వవాదుల వల్ల దేశంలో క్రిస్టియన్లపై దాడులు పెరిగిపోతున్నాయని, ఈ దాడులను ఖండిస్తున్నట్లు ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో ఎన్‌సీసీ మండల అధ్యక్షుడు రవికిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సామేలు, నాగార్జున, ఎన్.యాకోబు, ప్రభాకర్ పాల్గొన్నారు.

కమ్యూనికేటివ్ ఇంగ్లిష్‌పై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

సత్తుపల్లి, ఫిబ్రవరి 26: సత్తుపల్లిలోని జేవీఆర్ కళాశాలలో ఆంగ్ల విభాగం, టీఎస్ కేసీ సంయుక్త ఆధ్వర్యంలో కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగపర్చుకొని ఆంగ్లభాషపై పట్టు సాధించాలని సూచించారు. కోర్సు కోర్డినేటర్ రాంబాబు, ఆంగ్ల విభాగాధిపతి బంగారి, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రామచందర్‌రావు, సారంగపాణి, వినోద్‌కుమార్, మధు, మాధవి, చెన్నారావు, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వధర్మ క్షేత్రంలో నాగసాధువుల పూజలు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 26: మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో ఈ నెల 28న శివాలయ ప్రతిష్ఠ సందర్భంగా హరిద్వార్‌కు చెందిన నాగసాధువులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవకలస పూజ, హోమాలు, గణపతి పూజలు చేశారు.

టీడీపీ నాయకుడి మృతికి పలువురి నివాళి

కొణిజర్ల, ఫిబ్రవరి 26: మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఏలినాటి వెంకటప్పయ్య (97) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఆ పార్టీ జిల్లా నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథన్, హరీశ్, కొండబాల కరుణాకర్, మోత్కూరు వెంకటేశ్వరరావు తదితరులు వచ్చి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో పలు పార్టీల నాయకులు కొండబాల కోటేశ్వరరావు, బానోత్ చంద్రావతి, సూరంపల్లి రామారావు, తాతా సుధాకర్‌రావు తదతరులు ఉన్నారు.

'ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి'

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26: ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం డిమాండ్ చేశారు. మండలంలోని తిమ్మక్కపేటలోని ఉపాధి హామీ పనుల క్షేత్రాన్ని సంఘం ప్రతినిధులు సోమవారం సందర్శించి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ పనుల క్షేత్రంలో కూలీలకు చట్టం ప్రకారం సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు.

టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: ఎంఈవో

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 26: పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో వై.ప్రభాకర్ ఆకాంక్షించారు. మండలంలోని బనిగండ్లపాడులో శీలం రామ్మోహన్‌రెడ్డి స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం చల్లా రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదివి తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి కూడా మాట్లాడారు. మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఎంఈవో వై.ప్రభాకర్, ఉత్తమ ఉపాధ్యాయుడు జంగా గురునాథరెడ్డిలను సన్మానించారు.

మాట్లాడుతున్న ఎంఈవో వై.ప్రభాకర్

బాలికల ఉన్నత పాఠశాలలో క్రాఫ్ట్‌మేళా

వైరా టౌన్, ఫిబ్రవరి 26: వైరాలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆ స్కూల్ ఉపాధ్యాయురాలు మల్లేశ్వరి అధ్యక్షతన సోమవారం క్రాఫ్ట్‌మేళా నిర్వహించారు. ఇందులో విద్యార్థినులు లోకాస్ట్, నోకాస్ట్‌తో అద్భుతమైన రీతిలో ఆకర్షణీయంగా కళాకృతులను తయారు చేశారు. హెచ్ఎంతోపాటు క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ప్రేమలీల, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రాఫ్ట్‌మేళా నిర్వహిస్తున్న ఉపాధ్యాయినులు

ఉత్తమ విద్యుత్ వినియోగదారుడికి సన్మానం

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 26: ప్రతి నెలా క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించిన నిరుపేద కుటుంబానికి చెందిన ఓ వినియోగదారుడిని విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ముత్తగూడెం గ్రామానికి చెందిన కొమ్ము వెంకన్న నిరుపేద అయినప్పటికీ ప్రతి నెలా క్రమం తప్పకుండా గడువులోపు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాడు. చిన్నపాటి గుడిసెలో నివాసం ఉంటూ ఊర్లో గేదెలు మేపుతూ జీవిస్తున్నప్పటికీ ఒక్క నెల కూడా క్రమం తప్పకుండా బిల్ కలెక్షన్ మొదటిరోజే విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాడు. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బంది సోమవారం గ్రామంలో అతడిని సన్మానించారు. పంచాయతీ, విద్యుత్ ఉద్యోగులు సురేశ్, కృష్ణమూర్తి, మహేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నను సన్మానిస్తున్న విద్యుత్ సిబ్బంది

'పల్స్‌పోలియో'పై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ

మధిర రూరల్, ఫిబ్రవరి 26: మార్చి 3న జరగబోయే పల్స్‌పోలియో ప్రోగ్రాంలో పాల్గొనే ఆరోగ్య సిబ్బందికి మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యులు సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హెచ్.వీరబాబు మాట్లాడుతూ.. నేషనల్ ఇమ్యూనైజేషన్ డే సందర్భంగా మార్చి 3న ఆదివారం 0-5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. మండలంలో వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యాధికారులు సుభాషిణి, శరత్‌బాబు, భాస్కర్‌రావు, మరియరాణి, కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న వైద్యాధికారి డాక్టర్ వీరబాబు

ఎంఎన్‌సీ ప్లేస్‌మెంట్లలో 'ప్రియదర్శిని' విద్యార్థినుల ప్రతిభ

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 26: ప్రముఖ బహుళజాతి సంస్థ సన్‌గ్లేర్ టెక్నాలజీ లిమిటెడ్ నిర్వహించిన ఇంటర్వ్యూల్లో మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. కళాశాలలో సోమవారం నిర్వహించిన ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో పలు రౌండ్లలో సత్తా చాటారు. మొత్తం 196 మంది విద్యార్థునులు హాజరు కాగా.. వారిలో 72 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులకు ఇంటర్న్‌షిప్‌ల ద్వారా రూ.15 వేలు వేతనం ఇవ్వనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం రూ.3 లక్షల వార్షిత వేతనంతో ప్లేస్‌మెంట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థినుల కెరీర్‌కు ఈ ఇంటర్న్‌షిప్ చక్కటి అవకాశమని అన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. కళాశాల బాధ్యులు డాక్టర్ గోపాల్, అట్లూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థినులతో కళాశాల చైర్మన్

'నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలి'

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26: మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను వెలికితీసి వాటిని నిరుపేదలకు పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రామకృష్ణకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. తిరుమలాయపాలెంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ భూములను కొందరు నాయకులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున వాటిని పేదలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

'తమ్మినేని'కి సీపీఎం ఏపీ నాయకుడి పరామర్శ

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 26: ఇటీవల అనారోగ్యానికి గురై ఈ మధ్యే కోలుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రాన్ని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కందాడ మురళి పరామర్శించారు.మండలంలోని తెల్దారుపల్లిలో ఉన్న తమ్మినేని స్వగృహానికి సోమవారం చేరుకున్న ఆయన.. వీరభద్రం ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఇటీవల ప్రమాదానికి గురైన సీపీఎం నాయకురాలు బత్తుల హైమావతిని, సీనియర్ నాయకులు పీ.సోమయ్య సతీమణి సుశీలమ్మను పరామర్శించారు.

తమ్మినేనిని పరామర్శిస్తున్న కందాడ మురళి

పోలీస్ పికెట్‌ను ఢీకొన్న లారీ..

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 26: సత్తుపల్లి పట్టణం బాలాజీ థియేటర్ ఎదురుగా ఉన్న పోలీస్ పికెట్ స్టాండ్‌ను సోమవారం ఓ లారీ ఢీకొట్టి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కల్లూరు ఎస్సై షాకీర్ ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

కేంద్రంలో మూడోసారి బీజేపీదే అధికారం..

వైరాటౌన్, ఫిబ్రవరి 26: కేంద్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మోడీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. వైరా నిర్వహించిన సంకల్ప యాత్రలో మహేశ్వర్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రింగు రోడ్డు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్, నాయకులు పాల్గొన్నారు.